# రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులకు సహకారం అందిస్తా




**అవనిగడ్డ,కలంకౌంటర్ :** న్యాయవాద సోదరులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ అందుబాటులో ఉంటానని అవనిగడ్డ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాయపూడి వేణుగోపాలరావు అన్నారు . సోమవారం బెజవాడ బార్ అసోసియేషన్ హాల్లో నూతనంగా రాష్ట్ర ప్రాక్టీస్ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రాక్టీస్ అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీకి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించి దుశ్యాలువా పూల బోకెలతో తోటి న్యాయవాద సోదరులు ఘనంగా సత్కరించారు అనంతరం రాయపూడి చరవాణి ద్వారా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గంలో జాయింట్ సెక్రెటరీగా నియమించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు ప్రాక్టీస్ అడ్వకేట్ సొసైటీ యొక్క ఆశయాలను, న్యాయవాదుల అందరికీ తెలియపరిచే విధంగా చేస్తానని,సొసైటీ ఇంకా బలపడే విధముగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, నన్ను రాష్ట్రస్థాయిలో జాయింట్ సెక్రటరీ గా ఎన్నుకున్నందుకు సొసైటీ రాష్ట్రా అధ్యక్షులు గౌరీ మణి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి రంగారావులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ నూతన ప్రాక్టీస్ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా నా వంతుగా రాష్ట్రంలో ఉన్న న్యాయవాద సోదరులు అందరికీ వెల్ఫేర్ విషయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ నూతన అసోసియేషన్ విధివిధానాలను త్వరలో రాష్ట్రంలోని న్యాయవాద సోదరులందరికీ తెలియజేస్తానన్నారు.

## భక్త సమాజాలు రిజిస్ట్రేషన్లు చేయిస్తామంటే నమ్మి మోసపోవద్దు

**అవనిగడ్డ,కలంకౌంటర్ :** నియోజకవర్గంలోని 6 మండలాలలో గ్రామీణ ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటయ్యే భక్త సమాజాలను తిరుమల తిరుపతి దేవస్థానం రిజిస్ట్రేషన్ చేస్తామంటూ మోసపూరిత మాటలు చెప్పి నగదు వసూలు చేసుకువెళ్లే వారి మాటలను నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం అవనిగడ్డ మండల ధర్మచార్యులు అన్నపరెడ్డి కృష్ణ అన్నారు సోమవారము ఆయన మండల పరిధిలోని వేకనూరు సంతాన వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ 2017, 2018 లో రిజిస్టర్ అయిన భక్త సమాజాలు తరువాత ఏ సమాజాలు రిజిస్ట్రేషన్ అవ్వలేదని అక్కడ చేసుకోవడంలేదని అంతకుముందు రిజిస్టర్ అయిన వారికి %ఖ=ూ% 001 అని ప్రారంభించి నెంబర్లు ఇచ్చారు అని నాకు తెలిసి 300 భక్తి సమాజాలు రిజిస్టర్ అయ్యాయని గత 7 సంవత్సరాలుగా ఏ ఒక్క భక్త సమాజాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదన్నారు కానీ నేడు ప్రస్తుతం కొంతమంది ధనార్జనే ధ్యేయంగా చేసుకొని తిరుమల తిరుపతి దేవస్థానంలో మీ సమాజాన్ని రిజిస్టర్ చేయించి ఇన్సూరెన్స్ చేస్తాం ఐడెంటి కార్డులు ఇస్తాం అంటూ ఒక్కొక్క నెంబర్ నుండి 1500 రూపాయల నుండి 2000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు అని నా దృష్టికి వచ్చిందన్నారు అటువంటి వారిని మీరు నమ్మి ఎవరుకూడా సమాజం రిజిస్ట్రేషన్ కొరకు నగదు చెల్లించి మోసపోవద్దని హెచ్చరిస్తున్నాం అన్నారు తిరుమలలో కేవలం కొత్త సమాజాల అప్లికేషన్లు తీసుకొని వెరిఫికేషన్ చేసుకుంటున్నారని అనగా ఈ సభ్యులు గతంలో రిజిస్టర్ అయ్యారా లేదా వేరే గ్రూపులో ఉన్నారా అని మాత్రమే పరిశీలిస్తున్నారు అన్నారు ఎందులోనూ లేకుండా అప్లికేషన్లను వారి దగ్గరే పెట్టుకుని రిజిస్టర్ చేయండి అని వారికి ఉత్తర్వులు అందిన తర్వాత రిజిస్టర్ చేస్తారు అని మీరు కూడా మీ గ్రామాలలోని కొత్త సమాజాల అప్లికేషన్లు పంపాలి అనుకుంటే భజన సమాజం ప్రెసిడెంట్ నేరుగా అప్లికేషన్ తీసుకొని సమాజం సభ్యుల ఆధార్ నెంబర్లు జిరాక్స్ కాపీలు పాస్పోర్ట్ సైజు ఫోటోలు జత చేసి తిరుపతిలో ఉన్న వెంకటేశ్వర యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదురుగా గల శ్వేతా భవనంలోని హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రధాన కార్యాలయంలో భార్గవ్ అనే వ్యక్తిని కలిసి అతనికి అందజేయాలని ప్రస్తుతం రిజిస్ట్రేషన్ మాత్రం చేయడం లేదని ధర్మచార్యులు కృష్ణ సూచించారు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని తిరుమల తిరుపతి దేవస్థానం పేరు ప్రఖ్యాధులకు భంగం కలిగించే వారిని నమ్మి మోసపోకుండా ఎంతటి వారినైనా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

## బాధితుల సమస్యలను చట్ట పరిధిలో తక్షణమే పరిష్కరించాలి

-జిల్లా ఎస్పీ వకుల్ జిందల్







**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు 41 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 13, కుటుంబ కలహాలకు సంబంధించినవి 9, మోసాలకు పాల్పడినట్లు 5, ఇతర అంశాలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎస్బీ సిఐలు ఎ. వి. లీలారావు, ఆర్. వి. ఆర్. కే. చౌదరి, డిసిఆర్బి సిఐ బి. సుధాకర్ , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటురంగాన్నిమించి ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతాం!



(మొదటి పేజీ తరువాయి)
పూర్తిస్వేచ్ఛ ఇస్తారు. ఎన్నికష్టాలు వచ్చినా అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. విద్యార్థులు జీవితంలో కష్టమైన మార్గాన్ని ఎంచుకుంటే మంచి ఫలితాలు వస్తాయి. అందుకు నేనే ఉదాహరణ. ఎన్నికల్లో పోటీకి టిడిపి ఎప్పుడూ గెలవని మంగళగిరిని ఎంచుకున్నా. 2019లో ఓడిపోయాను, అయినా పట్టుదలతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ధైర్యంగా ముందుకు సాగా. అయిదేళ్లు కష్టపడి రాష్ట్రంలో 3వ అతిపెద్ద మెజారిటీ సాధించా. విద్యాశాఖ వద్దని చాలామంది చెప్పారు. ఎన్నికష్టాలు వచ్చినా ఫర్వాలేదని ఈ శాఖనే ఎంచుకున్నా.

**మీ విజయానికి కారణమైన వారిని మరువొద్దు..** మార్పు మీ నుంచే రావాలి. మీరు డ్రీమ్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్ పై రాసినవి చూశాను. స్కూలు ఎడ్యుకేషన్ కమిషనర్ విజయరామరాజు ప్రతిభ అవార్డు పొంది ఐఎఎస్ అధికారి అయి కమిషనర్ అయ్యారు. జీవితంలో మీ విజయానికి కారణమైన వారిని మరువద్దు. నా మెంటర్ రాజిరెడ్డి గారిని ఇప్పటికీ కలుస్తుంటా. మీ ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను మరువద్దు. కాలం మారినా గౌరవం తగ్గకూడదు. విద్యార్థులంతా బాధ్యతకలిగిన పౌరులుగా మెలగాలి. విద్యార్థులు జీవితంలో ఎన్ని పరీక్షలు ఎదురైనా వ్యక్తిత్వాన్ని వదులుకోవద్దు.

**నూరుశాతం అక్షరాస్యతకు మిషన్ అ..ఆ..!..** లిటరసీ రేటుపై ఇటీవల వచ్చిన రిపోర్టు చూసి ఆశ్చర్యపోయా. ఎపి దేశంలో అత్యంత దిగువన ఉంది. రాబోయే నాలుగేళ్లలో నూరుశాతం అక్షరాస్యత లక్ష్యంగా మిషన్ అక్షర ఆంధ్రను ప్రకటించాం. మంచివిధానాలతో విద్యారంగాన్ని ముందుకు తీసుకెళతాం. భారత్ శాంతియుత దేశం. పెహల్గావ్ మారణకాండకు సమాధానంగా ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రధాని ముష్కరులకు సరైన గుణపాఠం చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో మురళీనాయక్ ను కోల్పోయాం. ఆయన తల్లిదండ్రులకు ఒకేఒక బిడ్డ. ఏదైనా జరిగితే భారత్ నా వెనుక నిలుస్తుందని చెప్పిన ధీరోదాత్తుడు మురళీనాయక్. అటువంటి జవాన్లు బార్డర్ లో మనకోసం నిలబడుతున్నారు వారికి అండగా మనం నిలబడాలి. ప్రధాని ఏ పిలుపునిచ్చినా దేశభక్తిని చాటాలి, ఇప్పటివరకు 25ఉగ్రదాడులు జరగ్గా, తొలిసారి మోడీజీ నేతృత్వంలో సరైన గుణపాఠం చెప్పాం, వందే మాతరం అంటూ లోకేష్ విద్యార్థులతో కలసి నినదించారు.

**డ్రీమ్ వాల్ పై విద్యార్థుల జీవిత లక్ష్యాలు..** ఈ సందర్భంగా డ్రీమ్ వాల్, యాంబిషన్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్ పై విద్యార్థినీ, విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తీకరించారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అయి దేశానికి సేవచేస్తానని భీమిని ఎపి మోడల్ స్కూలు విద్యార్థిని జి.జితు, ఐఎఎస్ అధికారిని అవుతానని జి.జగదీష్, టీచర్ నై ఉత్తమ పౌరులను తయారుచేస్తానని భీమిని కెజిబివి జూనియర్ కాలేజి విద్యార్థిని సిహెచ్ ప్రియాంక, ఇంజనీరింగ్ చదివి దేశాభివృద్ధిలో కీలకమైన రోడ్లు వేస్తానని బోదెల జ్యోత్స్న తమ జీవిత లక్ష్యాలను వాల్ పై రాశారు. డాక్టర్ అయి పేదలకు సేవచేస్తానని నిడగల్లు జడ్ పిహెచ్ ఎస్ స్కూలుకు చెందిన ఆర్. ప్రజ్ఞ, ఎఐ ఇంజనీర్ అవుతానని పాలకొండ తమ్మినాయుడు స్కూలుకు చెందిన వావిళ్లపల్లి గాయత్రి, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ చదివి చాట్ జిపిటి వంటి నవీన ఆవిష్కరణలు చేస్తానని పాలకొండ సత్యసాయి జూనియర్ కళాశాలకు చెందిన కొమరపు గుణశ్రీ తెలియజేశారు.

**తల్లిదండ్రులను బాగా చూసుకుంటా!** గ్రాటిట్యూడ్ వాల్ పై పలువురు విద్యార్థులు తమ ఉన్నతికి కారకులైన వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. తాను పిహెచ్ డి చేసి పేరెంట్స్ ను బాగా చూసుకుంటానని కోటిపాం జడ్ పిహెచ్ ఎస్ కు చెందిన కె. లోకేష్ తెలుపగా, పాలకొండకు చెందిన ప్రహర్షిణి మంత్రి లోకేష్, కళాశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపగా, తమపై ప్రత్యేకశ్రద్ధ వహించి, ప్రోత్సహిస్తున్న చంద్రబాబు, లోకేష్ లకు రుణపడి ఉంటానని పాలకొండ సత్యసాయి కాలేజికి చెందిన కొమరపు గుణశ్రీ గ్రాటిట్యూడ్ వాల్ పై రాశారు. వాల్స్ పై విద్యార్థులు రాసిన మనోభావాలను ఆసక్తిగా చదివిన లోకేష్... విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికాశుక్లా, కళాశాల విద్య డైరక్టర్ నారాయణ భరత్ గుప్త, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఐటిడిఎ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

# 'స్వర్ణాంధ్ర -2047' విజన్ అమలుకు మరింత ఊతం

-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

(మొదటి పేజీ తరువాయి)
15 లక్షల బంగారు కుటుంబాలను... మార్గదర్శులు దత్తత తీసుకునేలా ప్రయత్నం చేస్తున్నాం. ఇందులో రిఫరల్ విధానం తీసుకొచ్చి ఎక్కువ మంది మార్గదర్శులను పరిచయం చేసే అధికారులను అవార్డులు ఇస్తాం.

**ప్రధానంగా 10రంగాల అభివృద్ధి..** '1. వ్యవసాయం, 2. పాడి, మత్స్య & హార్టికల్చర్ రంగాలు, 3. పరిశ్రమలు, వాణిజ్యం, లాజిస్టిక్స్, 4. సేవల రంగం & ఐటి, 5. ఆరోగ్యం, వైద్య సౌకర్యాలు, 6. విద్య & నైపుణ్య అభివృద్ధి, 7. పర్యావరణం & సహజ వనరుల పరిరక్షణ, 8. మౌలిక వసతులు %-% రోడ్లు, నీటి పథకాలు, ఇల్లు, 9. పట్టణాభివృద్ధి & గ్రామాభివృద్ధి, 10. పాలన సామర్థ్యం, డిజిటల్ గవర్నెన్స్... ఇలా 10 రంగాలను ప్రధానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు.

**డయాఫ్రమ్ కాపాడకపోవడం వల్లే పోలవరం ఆలస్యం..** 'గత ప్రభుత్వంలో డయాఫ్రమ్ వాల్ పరిరక్షించి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయ్యేది. అయినా 2027 కల్లా పూర్తిచేస్తాం. అమరావతిని 2028 నాటికి నిర్మిస్తాం. విశాఖను ముంబైలా తీర్చిదిద్దేలా ప్రయత్నిస్తున్నాం. 2026కి భోగాపురం విమానశ్రయం సాకారం అవుతుంది. పోలవరం-బనకచర్ల అనుసంధానం, విశాఖ-విజయవాడలో మెట్రోరైళ్లు, విశాఖ రైల్వే జోన్, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తాం.

**ఏడాదిలోనే ప్రజలకు నమ్మకాన్ని ఇచ్చాం..** 'ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అన్ని వ్యవస్థలను గాడిన పెడుతున్నాం. గత ప్రభుత్వం 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో తిరిగి 78 ప్రాజెక్టులను పునరుద్ధరించాం. పరిశ్రమలు పెట్టాలంటే భయపడ్డారు... పెట్టుబడిదారుల్లో ధైర్యం నింపుతున్నాం. సమస్యలు ఉన్నా ప్రజలకు ఏడాదిలోనే ఒక నమ్మకాన్ని ఇచ్చాం. కేంద్ర సాయాన్ని తీసుకుంటున్నాం. మరింత కష్టపడాల్సి ఉంది. మనకున్న నిధులన్నీ సమీకరించి సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. 15 శాతం వృద్ధి సాధించాలి. దీనికి నిర్దిష్టమైన ప్రణాళికలు అమలు చేస్తాం.'

**రామ్మోహన్ నాయుడును అభినందించిన సీఎం..** విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు... జీరో పావర్టీ పీ4 కార్యక్రమం కింద 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రికి తెలిపారు. రామ్మోహన్ నాయుడుని అభినందించిన ముఖ్యమంత్రి... మిగిలిన ప్రజాప్రతినిధులు కూడా దత్తత తీసుకుని మార్గదర్శి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విశ్లేషణల పేరుతో మహిళలను కించపరిచడం హేయమైన చర్య

-రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ డా. రాయపాటి శైలజ



**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి గురించి, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే మహిళలను కించపరుస్తూ సాగిన మీడియా విశ్లేషణను ఖండిస్తూ, రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ డా. రాయపాటి శైలజ సోమవారం విజయవాడ బెంజ్ సర్కిల్ లోని ప్రైవేట్ హోటల్లో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలను దూషించడం సరైన పద్ధతి కాదని, భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో రాజధాని ప్రాంత మహిళలను అవమానించడమే కాకుండా, అవహేళన చేయడం వారిని మరింత వేదనకు గురిచేసిందన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం ఒక రాజధాని ప్రాంత మహిళలకు మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తం ఉన్న మహిళలకు వర్తిస్తుందని అన్నారు. వివిధ మీడియా వేదికలలో మహిళలను అవహేళన చేసి, వారిని మానసిక హింసకు గురిచేసే విషపు సంస్కృతికి గత పాలకులే తెర తీసారన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో రాజధాని ప్రాంత మహిళలు న్యాయం కోసం రోడ్లెక్కిన, ధర్నాలు చేసిన, పోలిసుల చుట్టూ మహిళా కమిషన్ చుట్టూ తిరిగిన ఎవరూ పట్టించుకోకపొగ వారిని మరిన్ని చిత్రహింసలకు గురిచేసారని, అందుకు సమాధానంగానే తమ ఓటు ద్వార గత పాలకులను అధికారం నుండి తొలగించారని అన్నారు. ప్రభుత్వం మారితే తమ భవిష్యత్తు బాగుపడుతుందని ఆశించిన రాజధాని ప్రాంత మహిళలకు ఇలాంటి మాటలు మరింత వేదనకు గురిచేస్తున్నాయని, రాజధాని ప్రాంతం పట్ల గత పాలకుల వ్యతిరేక వైఖరి మారడంలేదని విమర్శించారు. ఒక మీడియా ఛానల్ లో మహిళల పట్ల సంకుచిత భావాలు వ్యక్తం చేయడమే కాకుండా విద్వేషాలు రెచ్చగొట్టేలా సంభాషణలు సాగడం, ఈ విషయం పట్ల ఇంతవరకు సదరు వ్యక్తులు గాని, చానెల్ యాజమాన్యం గాని తగిన రీతిలో స్పందించకపోవడం విచారించదగ్గ విషయం అన్నారు. జర్నలిజం పేరుతో సమాజాన్ని తప్పుద్రోవ పట్టిస్తున్న ఇలాంటి విశ్లేషకులపైన, పాత్రికేయుల పైన, చానళ్ళ పైన కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వాన్ని కోరుతామని, ఇలాంటి అసభ్య ప్రసారాలు చేసే టీవీ ఛానెల్స్ పై చర్యలు తీసుకోవాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ లకు వినతులు సమర్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయాన్ని ఒక సుమోటోగా తీసుకున్నామని, న్యాయం కొరకు తమ పరిధిలో ఎంతవరకు కృషి చేయగలమో అన్ని విధాల ప్రయత్నించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయంలో చట్ట పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులు స్పందించిన తీరుపై ఆమె హర్షం వ్యక్తం చేసారు. ఇప్పటికే ఈ సంభాషణలు చేసిన వారిపై, వారికీ సహకరించిన వారిపై పలు చోట్ల కేసులు నమోదు అయినట్లు తెలిపారు. అంతే కాకుండా ఈ విషయంలో మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, మీడియా సహకారం కూడా కావాలని సమావేశం లో పాల్గొన్న పాత్రికేయులను చైర్మన్ డా. రాయపాటి శైలజ కోరారు.

# పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులపై సమీక్ష

● జూన్ 30 నాటికి పనులు పూర్తి చేయాలి ● రానున్న 20 రోజులు అత్యంత కీలకం ● - మంత్రి నిమ్మల రామా నాయుడు



**రాజమహేంద్రవరం,కలంకౌంటర్ :** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల కు సంబంధించి పనులను జూన్ 30 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ అధికారుల పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. స్థానిక ఇరిగేషన్ కాటన్ గెస్టు హౌస్ లో ప్రభుత్వ ఇరిగేషన్ ప్రాజెక్టులు సలహాదారు ఎమ్. వెంకటేశ్వర రావు, ఈ ఎన్ సీ నరసింహ మూర్తి తో కలిసి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతి పై మంత్రి సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా జూన్ 30 కి నాటికి నీరు అందించాలని ఉద్దేశ్యం తో అందుకు అనుగుణంగా షెడ్యూల్ నిర్ణయించడం జరిగిందని, ఎనిమిది ప్యాకేజీల తో కూడిన పనులను వేగవంతం చేసే క్రమంలో ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఆయా ప్యాజీలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పనుల పురోగతి పై ప్యాకేజీ కింద వివిధ సూపరింటెండెంట్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చేపట్టిన పనులు పురోగతి, ప్రస్తుత యదార్థ స్థితి పై మంత్రి సమీక్షించడం జరిగింది. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం లో వెనుకబడిన ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరణ కోరాలని ఆదేశించారు. ఇప్పటికే ఆమేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలియ చేయగా, ఏ విధమైన వివరణ కోరడం జరిగింది వాటిని అందచెయ్యాలన్నారు. ఆయా ప్యాకేజీ కింద పనులు చేపట్టడం లో నిర్లక్ష్య వైఖరి ఉంటే, రొటీన్ పద్ధతిలో వివరణ కోరడం సముచితం కాదని తెలిపారు. ప్రాజెక్ట్ పనులు పూర్తి చెయ్యడం కోసం 20 రోజుల సమయం ఉందని, ఈ 20 రోజులు అత్యంత కీలకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి, నీరు విడుదల చేయాలని లక్ష్యం తో ఉందని, మీరు దృష్టి పెట్టి, సంకల్పం తో ముందుకు అడుగులు వేస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయని మంత్రి తెలిపారు. నిధులు మంజూరు విషయంలో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతి పై ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు ఇరిగేషన్ ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పెడన మున్సిపల్ కమిషనర్ యం.గోపాలరావు బదిలీ!..

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** పెడన మున్సిపల్ కమిషనర్ గా నెల్లూరు లో సూపర్డెంట్ గా పనిచేస్తున్న ఎల్ చంద్రశేఖర్ రెడ్డిని పెడన మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి పై బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ. ఇప్పటివరకు పెడన మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన ఎం గోపాలరావు మచిలీపట్నం కార్పొరేషన్ కు అసిస్టెంట్ కమిషనర్ గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు.

# హోం మంత్రికి మొక్కతో స్వాగతం



**విజయనగరం,కలంకౌంటర్ :** "షైనింగ్ స్టార్స్-2025" కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ను జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ వద్ద జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.






**చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహెూత్సవం కోనేరు సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు పాల్గొన్నారు.**
-మచిలీపట్నం,కలంకౌంటర్:








**తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తదితరులు.**
-తిరుపతి,కలంకౌంటర్:



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు






**తిరుపతి,కలంకౌంటర్ :** మన పూర్వీకులు అందించిన పురాతనమైన యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయం నుండి రామచంద్ర పుష్కరిణీ వరకు అవగాహన ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం పురాతనమైన యోగా ప్రతి ఒక్కరూ అలవరుచుకుని పాటిస్తే ఆరోగ్యంగా జీవిస్తారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నెలరోజుల పాటు ఈ యోగాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 21 వ తేదీ ఐదు లక్షల మందితో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ యోగా చేయడం వలన శారీరకంగా, మానసికంగా ఆరోగ్యకర జీవనం గడపవచ్చునని అన్నారు. నగరంలోని ప్రతి వార్డులో ప్రజలకు యోగా పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో యోగా పోటీలు కూడా నిర్వహించామని అన్నారు. యోగాలో అందరూ శిక్షణ పొంది ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఇప్పటి వరకు నగరపాలక సంస్థ పరిధిలో 75 వేల మంది రిజిస్టర్ చేసుకున్నారని, ఈ సంఖ్య లక్షకు పైగా అవుతుందని అన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన పోటీల్లో సుమారు 500 మంది పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ వూక విజయకుమార్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, అనిత, నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసీపీ బాలాజి, మేనేజర్ హాసీమ్, తదితరులు ఉన్నారు.

# బొబ్బా గోవర్ధన్ సేవలు అభినందనీయం



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోవర్ధన్ ను ఘనంగా సత్కరించిన పార్టీ నేతలుఅవనిగడ్డనియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం బొబ్బా గోవర్ధన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మహానాడుకు వెళ్లేందుకు బస్సులు, వాహనాలు సమకూర్చడమే కాక వారికి కడపలో అన్ని వసతులు సమకూర్చిన బొబ్బా గోవర్ధన్ ను పార్టీ నేతలు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ కోసం గడచిన ఆరు సంవత్సరాల కాలంగా గోవర్ధన్ అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు హైటెక్ బస్సులు ఏర్పాటు చేయడంతో పాటు మహానాడుకు తరలి వెళ్లిన ప్రతీ కార్యకర్తను స్వయంగా కలసి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం సామాన్యమైన విషయం కాదని అన్నారు. ఆయనకు రాబోయే రోజుల్లో పార్టీకి పరంగా ఉన్నత అవకాశాలు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు మాట్లాడుతూ గడచిన 15 సంవత్సరాల కాలంలో నియోజకవర్గం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మహానాడుకు వెళ్లింది లేదని, పార్టీ మండల గ్రామ స్థాయి నేతలపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా బొబ్బా గోవర్ధన్ సహకారం అందించడంతోనే మహానాడుకు వెళ్లాలని ఆశించిన ప్రతీ కార్యకర్త మహానాడుకు వెళ్లడం సాధ్యపడింది అన్నారు. దీనికి తోడు గడచిన సంవత్సరన్నర కాలంగా పార్టీ కోసం నియోజకవర్గ కేంద్రంలో స్వంత ఖర్చుతో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి నిర్వహించడం, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భుజస్కంధాలపై వేసుకొని నిర్వహించడం ఇంచార్జి లేని నియోజకవర్గం లో పార్టీ శ్రేణుల్లో భరోసాను నింపిందన్నారు. గోవర్ధన్ నాయకత్వాన్ని నియోజకవర్గ కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారని బండే శ్రీనివాస రావు అన్నారు.. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు తెలుగుదేశం నేతలు బండే శ్రీనివాసరావు, రావి రత్నగిరి,మండలి రామ్మోహన్ రావు, బండే రాఘవ, మోర్ల జయలక్ష్మి,పైడిపాముల స్వప్న, బావిశెట్టి కనకదుర్గ,కనగాల రాధ,నారాయణమ్మ, పర్చూరి దుర్గాప్రసాద్, షేక్ బాబావలి, మెగావత్తు గోపి,మేడికొండ విజయ్, ఘంటశాల రాజమోహన రావు,అప్పికట్ల రవీంద్ర బాబు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, గోగినేని బుజ్జి,పిల్లి మల్లికార్జున రావు, బాల కోటేశ్వరరావు,కోట సాయి, బచ్చు రమణ,పూతబోయిన శ్రీనివాసరావు, తోట సూర్యం,రేపల్లె ప్రతాప్,కొల్లూరి వాసు,మాచర్ల భీమయ్య,మెరుగు సోమిరెడ్డి, మైల హరిబాబు, గుగ్గిలం శ్యామ్ కుమార్, తూమాటి ప్రసాద్,గాలం శ్రీను,పాటిబండ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 35 వినతులు - కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 35 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా ముగ్గురు తమ సమస్యలు తెలుపగా, 32 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ అనిల్ కుమార్ కోరారు. సప్తగిరినగర్ నందు రోడ్లు సరిగా లేవని, ఎలుకలు గుంతలు లోడేస్తున్నాయి అరికట్టాలని, సుందరయ్య నగర్ స్మశానం దారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, బృందావన్ నగర్ కు సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, గొల్లవాని గుంట రోడ్డు, తిమ్మినాయుడు పాలెం రోడ్డులో టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, కొత్తపల్లి కన్నారెడ్డి కాలనిలో మాస్టర్ ప్లాన్ రోడ్డు వేశారని ఇంట్లోకి దారి లేకుండా డ్రైన్ నిర్మించారు పరిష్కరించాలని, విద్యాపీఠం వద్ద పెద్ద కాలువలో స్విమ్స్ వ్యర్థాలు వస్తున్నాయి శుభ్రం చేయాలని, సినిమా థియేటర్ నందు పార్కింగ్ ఫీజు ఎక్కువగా ఉంది అరికట్టాలని, సంజీవయ్య నగర్ నందు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, జీవకోన అంబేద్కర్ కాలని లో తెలుగుగంగ నీరు సక్రమంగా సరఫరా చేయాలని, టిటిడి పరిపాలనా భవనం పక్కన కాలువపై నిర్మాణం పూర్తి చేయాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డీసీపీ మహాపాత్ర, దేవి కుమారి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ డి. ఈ. లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# సేవకు అంకితమైన కందుకూరు శ్రీవారి సేవకులు





**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు పట్టణంలో తట్టెంపూడి రమణయ్య ఆధ్వర్యంలో శ్రీవారి సేవకులు సేవకు అంకితమయ్యారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాల్లో పరకామణి సేవ, దేవాలయాల్లోని వివిధ సేవా కార్యక్రమాలకు తొట్టెంపూడి రమణయ్య తమ మిత్రబృందంతో కలిసి గత కొన్ని సంవత్సరాల నుంచి సేవలో పాల్గొంటున్నారు. వీరిలో పురుషుల 15 మంది, స్త్రీలు 15 మంది సేవలో పాల్గొంటారు. తమ సొంత ఖర్చులతోటి ఆయా దేవాలయాల్లోకి వెళ్లి సేవలు చేస్తుంటారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ ప్రముఖ దేవాలయాలైన విజయవాడ కనకదుర్గమ్మ, మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి, సిరిపురం లక్ష్మీ అమ్మవారి దేవాలయం, భద్రాచలం రామాలయం, కామేపల్లి పోలేరమ్మ తల్లి దేవాలయం ఇలాంటి ప్రేమ దేవాలయాల్లో సేవ చేయడం తమకెంతో ఆనందాన్ని సంతృప్తినిస్తుంది అన్నారు. దైవ సేవకు మించిన సేవ, ఆనందం ఈ ప్రపంచంలో మరొకటి లేదని శ్రీవారి సేవకుల్లో ఒకరైన కల్లూరి వెంకటేశ్వర్లు సంతోషం వ్యక్తం చేశారు.

# కందుకూరు నూతన ఎస్సైగా పి శివ నాగరాజు




**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు పట్టణ నూతన ఎస్సైగా పి. శివ నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై శివ నాగరాజు మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యతనిస్తానని అన్నారు. శాంతిభద్ర లతో పాటు ఫ్రెండ్లీ పోలీసులకు ప్రాధాన్యతనిస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పేకాట గంజాయి, మా దగ్గర ద్రవ్యాల వినియోగంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శివ నాగరాజు అన్నారు.

# ప్రజా పిర్యాధుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి - కమిషనర్ కే.అనూష



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పురపాలక సంఘ కార్యాలయమునందు సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాధుల / డయల్ యువర్ కమీషనరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అనూష తెలిపారు. ప్రజా పిర్యాదుల ద్వారా 4 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనరు కె. అనూష తెలియజేశారు. ఈ కార్యక్రమములో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం కందుకూరు పురపాలక సంఘ కార్యాలయము కమీషనర్ ఛాంబర్ నందు జరుగు జా పిర్యాధుల (PGRS) కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవలసినదిగా మున్సిపల్ కమీషనరు కె. అనూష పట్టణ ప్రజలకు తెలియజేశారు. పురపాలకసంఘ పారిశుధ్య వగైరా సమస్యలు కొరకు కార్యాలయ నెం: 9177700267నకు ఫోన్ ద్వారా కూడా తెలియజేయవచ్చునని ఆమె తెలియజేశారు.

# గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాలు





**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్:** పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తారీకు గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు అన్న ప్రసాద భోజనాల పంపిణీకి దాతలు వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి, సముద్రాల ప్రకాష్ ధర్మపత్ని రేణుక, గంధం మెహర్ కుమార్ ధర్మపత్ని మేనక, వెలుగురి అశోక్ కుమార్ ధర్మపత్ని శ్వేత సహకారంతో అన్న ప్రసాద్ భోజనాలు అందించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జి శ్రీనివాసరెడ్డి, ఈవో కే కశ్య నాయక్, ఉప ఎంపీపీ గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, మండల స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, జనసేన నాయకులు పాలెపోగు బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత,భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, చింతల శారద, చిన్ని అనంతలక్ష్మి, పల్లా పద్మ, చింతా సుశీల, చింతా రేణుక, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఎం రమ్య, డాక్టర్ కే లక్ష్మి మౌనిక, సి హెచ్ ఓ కే. మల్లయ్య, హెచ్ వి వెంకటమణి, హెల్త్ అసిస్టెంట్ ఎం లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

3

# హిందూ సామ్రాజ్య దినోత్సవం




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నేతాజీ మిత్రమండలి ఆద్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం కార్యక్రమం కూనపరెడ్డి ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. వక్తలు కూనపరెడ్డి శ్రీనివాస్, గద్దం రాజు మాట్లాడుతూ శివాజీ మహారాజ్,హిందూ ధర్మం, సంస్కృతులను రక్షించడం లో ఆయన సేవలు అగ్రగామిగా నిలిచాయని, అందుకోసం ఆయన జీవితం అంకితం చేసి, విదేశీ దురాక్రమణ దారులైన మొగలాయి, సుల్తాన్లను తన శక్తి యుక్తి లతో, గెరిల్లా పోరాట పటిమ తో ఓడించి, సంహరించి,నిలువరించాడు. శివాజీ వీరోచిత చరిత్ర ను మరుగు పరిచి బ్రిటిష్ వారు, స్వాతంత్ర్య అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం, విదేశీ దురాక్రమణ దారులైన మొగలాయి, సుల్తాన్ల గురించి గొప్పగా వ్రాసి, దేశంలో రాజుల చరిత్ర ను వక్రీకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి జిజియా బాయి భారత, రామాయణ కధలతో కలుగచేసిన స్ఫూర్తి తో శివాజీ మహారాజ్ 16 సంవత్సరాల వయసులో చిన్నగా సైన్యాన్ని తయారుచేసికొని తోరణం దుర్గాన్ని జయించి హిందూ ధర్మరక్షణ కు తొలి అడుగు వేసి హిందూ వులలో ఆత్మస్థైర్యం కలిగించాడని పేర్కొన్నారు. , పరిపాలన దక్షుని గా రాజ్యపరిపాలకునిగా, అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం పాటిస్తూ వ్యవసాయానికి, సముద్ర వ్యాపారానికి ప్రోత్సాహం అందించాడని నివాళులర్పించారు . ఈకార్యక్రమంలో ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, విన్నకోట సుబ్బారావు, సలాది రామకృష్ణ, జె. సుబ్రహ్మణ్యం, జుజ్జురి ప్రసాదు, వెన్నాఫణి రాజ్, మర్రి త్రిలోక్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి - సబ్ కలెక్టర్ శ్రీపూజ




**కందుకూరు,కలంకౌంటర్:** ప్రతి ఒక్కళ్ళు యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి అని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమాణి శ్రీ పూజ అన్నారు. జూన్ 21న జరిగే యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచన మేరకు కందుకూరు పట్టణంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు యోగాంధ్ర అవగాహన ర్యాలీ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సబ్ కలెక్టర్ శ్రీ పూజ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ సాగింది. పట్టణంలోని అన్ని సచివాలయాల వద్ద నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కళ్ళు యోగా క్రమం తప్పకుండా చేయటం వలన ఆరోగ్యంగా ఆనందంగా జీవించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కే అనూష, మెడికల్ ఆఫీసర్, యోగా ట్రైనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు చిలకపాటి మధు, మాదాల మాల్యాద్రి, చల్లా మధు, షేక్ రఫీ, శివ, చదలవాడ కొండయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల,కలంకౌంటర్ :** ప్రజల చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని సోమవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి నిర్వహించారు. కుటుంబ సమస్యలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక మోసాలు, భూవివాదాలు ఇతర పలు రకాల సమస్యలను చెప్పుకోవడానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి అర్జీ దారులు విచ్చేసినారు. ఎస్పీ ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి అర్జీలను వేగవంతంగా విచారించి చట్ట పరిధిలో నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులకు తెలిపారు. అర్జీల పై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ ప్రజలకు భరోసా కల్పించారు. ఎస్పీ నిర్వహించిన పి.జి. ఆర్.ఎస్ కార్యక్రమానికి మొత్తం 36 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యం.శ్రీనివాసులు, పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



# చైర్మన్ సీతారామయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఆంజనేయులు



**కందుకూరు, కలంకౌంటర్ :** ఒంగోలు పట్టణంలో ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ కామేపల్లి సీతారామయ్య కి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా మాజీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి తానికొండ ఆంజనేయులు.

# విలువలతో కూడిన జర్నలిజం ఉండాలి.. దీనిపై చర్చ జరగాలి

**- ఆలపాటి సురేష్ కుమార్, చైర్మన్, సి. రాఘవాచారి మీడియా అకాడమి**




**విజయవాడ, కలంకౌంటర్:** దేశంలో, రాష్ట్రంలో విలువలతో కూడిని జర్నలిజాన్నిప్రోత్సహించాలని సి. రాఘవాచారి మీడియా అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ తెలిపారు. మొఘల్ రాజ పురంలోని సి. రాఘవాచారి మీడియా అకాడమి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లా డుతూ మీడియాలో నైతిక విలువలు చాలా ముఖ్యమని ఎవరికి వారు ఆ విలువలను పాటిస్తే సమస్యలు రావన్నారు. కొందరు అనైతిక జర్నలిజాన్ని ప్రోత్సహిస్తున్నా రన్నారు. శుక్రవారం మీడియా చానెల్ చర్చాగోష్టిలో కృష్ణంరాజు పాల్గొంటూ చేసిన వ్యాఖ్యలు సందర్భోచితం కాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని దేవతల రాజధాని అన్న మాటలను కృష్ణం రాజు కించపరుస్తూ మాట్లాడారన్నారు. అమరావతిని వేశ్యల రాజధాని అని మాట్లాడం సమంజసం కాదన్నారు. సంబంధిత ఛానల్ డిబేట్ లో రాజధాని మహిళలను కించ పరుస్తూ మాట్లాడం సమంజసం కాదన్నారు. అసలు టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలో వచ్చిన వార్తలో కొన్ని రాష్ట్రాల్లో సెక్స్ వర్కర్స్ ఎక్కువన్న వార్త వచ్చింది కాని అమరావతి పేరు లేదన్నారు. జర్నలిజంలో సందర్భం చాలా ముఖ్యమైందని, సందర్భం లేకుండా మాట్లాడారంటే ముందస్తు పథకంలో భాగంగా ఈ వ్యవహారం నడిచినట్లు అర్ధమౌతుందన్నారు. ఆ ప్రాంత వాసులకు కోపం వచ్చిన సందర్భంగా సమస్య తీవ్రమైందన్నారు. ఎవరు రాజకీయాలు జోడించాలో తెలుసుకోవాల్సిన పరిస్థితి పౌర సమాజంపై ఉందన్నారు. చర్చ నిర్వహించిన వ్యక్తి చానెల్ మేనేజ్ మెంట్ కు క్షమాపణలు చెపుతామంటున్నారు.. ఆ మీడియాని నడుపుతున్న వాళ్లు ఓ రాజకీయ పార్టీని కూడా నడుపుతున్నారని, వారు పౌర సమాజానికి వ్యతిరేకంగా ఉంటారన్నారు. రాజకీయ పార్టీని నడిపే వ్యక్తులు మీడియాని నడిపితే, అందులో పనిచేసే ఉద్యోగులు ఆ వ్యక్తుల కోసం పనిచేస్తారు కాని, సమాజం కోసం పనిచేయరన్నారు. అందుకే పరిస్థితులు ఇలా ఉన్నాయని, అది సమాజానికి నష్టమన్నారు. సమాజానికి మేలు చేసే మీడియా ప్రజలకు కావాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజా హితంగా మీడియా ఏవిధంగా ఉండాలో, ఏవిధంగా ఉండకూడదో తెలిపే లా చర్చ ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు నడిపే మీడియాపై చర్చ జరగాలని, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో చర్చలు జరిపితేనే మంచీ, చెడులకు తేడా తెలుస్తుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో మీడియా అకాడమీ దీనికి వేదికగా ఉంటుందన్నారు. ఆ చర్చలను లాజికల్ గా ఒక ముగింపుకు తీసుకెళదామన్నారు. జరిగిన డిబేట్ ను ఇంటర్నెట్ నుంచి డిలీట్ చేయాలని, తీసివేసినట్లు ఒక ప్రకటన ఇవ్వాలని ఆ మీడియా యాజమాన్యానికి తెలియజేస్తున్నానన్నారు. రాజకీయ పార్టీలు నడుపుతూ అదే చేతితో మీడియా నడిపే వారి నుంచి నిజాయితీ ఆశించలేమన్నారు. ఆ మీడియా యజమాని ప్రయోజనాల కోసం పనిచేస్తుంది కానీ ప్రజా ప్రయోజనాల కోసం కాదన్నారు. ఇతర మీడియా సంస్థలనూ, ఇలాంటి రాజకీయ కుటుంబాలు నడిపే మీడియా సంస్థలనూ ఒకే గాటన కట్టడం కుదరదన్నారు. యజమాని తిరిగి అధికారంలోకి రావడం లక్ష్యంగా వార్తలు ఇచ్చే మీడియా ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగానే వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి అనైతిక జర్నలిజాన్ని ఎండగట్టాల్సిన అవసరం ఉందని చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ తెలియజేశారు.

# జన్మదిన శుభాకాంక్షలు



**మచిలీపట్నం,కలంకౌంటర్:** గో సేవకుడు ఓలేటి శేఖర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సమాజం నాయకులు.

# వైసిపి నాయకులు మన ఊరి పండుగ మసుల బీచ్ ఫెస్టివల్ విజయవంతం చూసి ఓర్వలేక పోతున్నారు




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బందరు చరిత్రలో ఇలాంటి బీచ్ ఫెస్టివల్ మంత్రి కొల్లురవీంద్ర, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల ప్రజలు హర్షిస్తున్నారనీ, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి ల సహకారంతో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మచిలీపట్నంలో టూరిజాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తుంటే వైసీపీ నాయకులు కళ్ళండి చూడలేక ప్రజల్లో అభద్రతాభావం కలుగజేసే విధంగా మాట్లాడిన కూడా ప్రజలు వైసీపీ నాయకుల మాటలు నమ్మకుండా మన ఊరి పండుగ మసుల బీచ్ ఫెస్టివల్ మంత్రి కొల్లు రవీంద్ర సారధ్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి దేశ, విదేశాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడం చూస్తుంటే మచిలీపట్నం లో పుడమి పులకరించింది అన్నారు. మచిలీపట్నం చరిత్రలో ఇలాంటి బీచ్ ఫెస్టివల్ గత కాంగ్రెస్ పాలకులు మరలా చెప్పుకునే వైసిపి పాలకులు ఇలాంటి ఉత్సవాలను ఎన్నడూ చేయకుండా మచిలీపట్నం అభివృద్ధిని భ్రష్టు పట్టించారు అని మండిపడ్డారు. నాలుగు రోజులపాటు జరిగిన మసూల బీచ్ ఫెస్టివల్ కు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నందున బీచ్ ఫెస్టివల్ కు సహకరించిన ప్రతి ఒక్క అధికారికి, ప్రజలకు, కూటమి నాయకులకు మంత్రి కొల్లు రవీంద్ర తరపున పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు కృష్ణా జిల్లా అధ్యక్షుడు, గోపు సత్యనారాయణ మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు, లోగిశెట్టి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి, బచ్చుల అనిల్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాటం మధుసూదన్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకుడు గుమ్మడి విద్యా సాగర్ ,తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, బురక బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక స్పష్టంగా ఉండాలి



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక సమగ్రంగా తయారు చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్సులో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ అధికార యంత్రాంగంతో ఆయన మాట్లాడుతూ సీఎం ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు. నియోజకవర్గ స్థాయి ప్రణాళికలో ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్.అండ్.బీ, పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్, టూరిజం శాఖల ద్వారా ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రస్తుత ప్రతిపాదనలు, నూతన అంచనాలతో నివేదిక తయారు చేయాలని సూచించారు. 2047 వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు కృత నిశ్చయంతో భాగస్వాములు కావాలన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పది సూత్రాల ప్రణాళిక సమర్థవంతంగా అమలు కావాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీలు బాధ్యతగా పని చేయాలన్నారు. సీఎం చంద్రబాబు పది సూత్రాలు ప్రైమరి, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో 15 శాతం పురోగతి సాధించాలన్నారు. పీ4 ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేద్దామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే వేడుకలు, నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, నూతన అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపనలపై సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. సమావేశంలో ఆరు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఇంజినీరింగ్ శాఖల డివిజన్, మండల అధికారులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ యూనిట్ కార్యాలయం ఏర్పాటుకు అనువుగా ఉన్న కార్యాలయ భవనాలు పరిశీలించారు.

# కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి - జిల్లా కలెక్టర్

## విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ బహుకరణ













**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు శ్రమించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు ఉద్బోధించారు. 2024%–%25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సోమవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి "షైనింగ్ స్టార్స్" పేరిట 201 మంది విద్యార్థులకు అవార్డులు అందించారు. ఈ అవార్డుల్లో భాగంగా, విద్యార్థులకు రూ.20 వేలు నగదు, ఒక మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. పదవ తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు, అలాగే ఇంటర్మీడియట్ లో 830 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు ఈ అవార్డులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎంతో కష్టపడి మంచి మార్కులు సాధించారని అభినందించారు. ప్రపంచంలో ఎంతో మంది కృషి, పట్టుదలతో గొప్ప విజయాలను అందుకున్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని తమ లక్ష్యాలను సాధించాలన్నారు. సైకిల్ ప్యూర్ అగరబత్తి నారాయణరావు, రిలయన్స్ కంపెనీ అధినేత ధీరుభాయ్ అంబానీ, ఆపిల్ కంపెనీ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్, శ్వేత విప్లవం పితామహుడు వర్గీస్ కురియన్ తదితర గొప్ప వ్యక్తుల విజయ గాధలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించి వారిలో స్ఫూర్తిని నింపారు. విద్యార్థి దశ నుంచి ఉద్యోగం సంపాదించే క్రమం వరకు విద్యార్థులు మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండాలని, జ్ఞానాన్ని సంపాదించేందుకు మంచి పుస్తకాలు చదవాలని, మత్తు పదార్థాలతో చెడు అలవాట్లకు లోను కాకూడదని, పొరుగువారితో మంచి సంబంధాలు కలిగి ఉండాలని, అపజయాలను చాలెంజ్ గా తీసుకోవాలని, జీవితంలో హాస్యం కలిగి ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు పయనించేలా తగిన ప్రోత్సాహం అందించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశం అన్నారు. బాగా చదివే విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారి నుంచి అత్యుత్తమ ఫలితాలను ఆశించవచ్చున్నారు. తొలినాళ్ళల్లో తాను పాఠశాల, కళాశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేసి తర్వాత పోలీసు శాఖకు ఐపీయస్ గా వచ్చానని జీవితంలో ఎదిగిన క్రమాన్ని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, విలువలపై ఒక మంచి పుస్తకాన్ని రాశారని, ఎలాంటి స్వలాభం ఆశించకుండా సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమయ్యే ఆశావహులందరికీ ఆయన ఆ పుస్తకాన్ని ఉచితంగా అందించారని, అలాంటి వ్యక్తులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. జిల్లా పరిధిలోని కొన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై నేర ప్రవృత్తి వైపు యువత పయనించి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, అలాంటి పరిస్థితుల వైపు విద్యార్థులు పోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువులు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు సరైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రుల నిర్ణయాలే కాకుండా ప్రస్తుత ప్రపంచంలో ఉన్న అవకాశాలను బేరీజు వేసుకుని సొంత నిర్ణయాలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు లేదా బంధువులు చెప్పారని సివిల్ సర్వెంట్లు, డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలని కాకుండా, విద్యార్థులకు ఉన్న ఆసక్తి మేరకు ఆయా రంగాలను ఎంచుకోవాలని, అందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సమాజంలో ఉన్న అవకాశాలను అన్వేషించాలన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఆత్మవిశ్వాసం, ధైర్యం, రిస్కు తీసుకునేతత్వం వంటి అలవాట్లు ఎంతో అవసరమని సూచిస్తూ కుటుంబ, వ్యక్తిగత అభివృద్ధి లక్ష్యంగా మంచి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు జెడ్పీ ఆవరణలో ఏర్పాటు చేసిన కలల కుటీరం అనే స్టాల్ ను వారు సందర్శించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారో వారి స్వహస్తాలతో రాసిన లేఖలను ఆసక్తిగా చదివారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, కూటమి నాయకులు బండి రామకృష్ణ, గురుమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో రేపు కూడా ఎండలు మండిపోతాయట!

**విజయవాడ, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం విభిన్నంగా కొనసాగుతోంది. ఒకవైపు పలు జిల్లాలు తీవ్రమైన ఎండలతో మండిపోతుండగా, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

**మంగళవారం(జూన్ 10)పలు జిల్లాల్లో తీవ్ర ఉక్కపోత..** వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, మంగళవారం రాష్ట్రంలోని విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తీవ్రమైన ఉక్కపోత వాతావరణం నెలకొంటుంది. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుండి 42.5 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com